క్లుప్తంగా

మొరాయించిన జాతీయ జెండా



జెండాను కిందకు దించుతున్న సిబ్బంది

డోర్నకల్: స్థానిక తహసీల్‌లో జాతీయ పతాకావిష్కరణ సక్రమంగా జరగకపోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. వివిధ ప్రాంతాల్లో జాతీయ పతాకావిష్కరణ ముగించుకుని ప్రజాప్రతినిధులు, పోలీసులు, నాయకులు తహసీల్ కార్యాలయానికి చేరుకోగా ఆలస్యంగా చేరుకున్న తహసీల్దారు స్వాతి బిందు హడావిడిగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ పతాకాన్ని సక్రమంగా అమర్చకపోవడంతో ఆవిష్కరణలో ఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో కార్యాలయ సిబ్బంది పతాకాన్ని కిందికి దించి సరి చేసి అనంతరం తహసీల్దార్ జెండాను ఆవిష్కరించారు.

బాధిత కుటుంబానికి అండగా..

బయ్యారం: బయ్యారం మండలకేంద్రానికి చెందిన నెలమర్రి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. దీంతో వివిధ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న 1991–92 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన మిత్రులు రూ.40వేలు శ్రీనివాస్ భార్యకు గురువారం అందజేశారు. గణేష్, గిరిబా బు, దామోదర్, రమేష్, పాష, దేవదాస్, శ్రీని వాస్, నాగరాజు, వెంకన్న, శ్రీకాంత్, పాష, సత్యనారాయణ పాల్గొన్నారు.

విద్యార్థులకు అల్పాహారం



బయ్యారం: మండలకేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు అల్పాహారం అందజేసేందుకు పూర్వ విద్యార్థి డాక్టర్ సీతారాంనాయక్ రూ.20వేలు అందజేశారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో కార్డియాలజిస్ట్‌గా పనిచేస్తున్న సీతారాంనాయక్ తను చదువుకున్న పాఠశాల విద్యార్థులు ప్రత్యేక తరగతులకు హాజరైన సమయంలో అల్పాహారం అందించేందుకు సాయం చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ పూల్‌చంద్‌తో పాటు ఉపాధ్యాయులు సీతారాంనాయక్‌ను సన్మానించారు.

మద్దతు ధర అమలు చేయాలి

నెహ్రూసెంటర్: ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంటలకు మద్దతు ధర చట్టం అమలు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జిల్లా కేంద్రంలో రైతు సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ట్రాక్టర్, ద్విచక్ర వాహనాల ర్యాలీ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ.. రైతుల ఉద్యమాలతో రద్దు చేసిన రైతు వ్యతిరేక చట్టాలను మరో విధంగా అమలు చేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తుందన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్ల బిగింపు కార్యక్రమాన్ని విరమించుకోవాలన్నారు. చిన్నచంద్రన్న, వెంకన్న, ఐలయ్య, వీరన్న, నాగేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు, రాజన్న, యాకయ్య పాల్గొన్నారు.

వ్యక్తి మృతి

కేసముద్రం: ఓ గ్రానైట్ క్వారీలో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలోని కేసముద్రంవిలేజ్ సమీపంలో గురువారం చోటుచేసుకుంది. ఎస్సై రమేష్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కేసముద్రంవిలేజ్ సమీపంలోని గాయత్రి గ్రానైట్ క్వారీలో ఈ నెల 16న పనులు నిర్వహిస్తుండగా, ప్రమాదవశాత్తు క్రేన్ జాయింట్ ఊడిపోవడంతో, క్రేన్‌పైనున్న తమిళనాడు రాష్ట్రం కల్‌కుర్చీ జిల్లా చెరువత్తూర్‌కి చెందిన చిన్నస్వామి(45), ఒడిస్సా రాష్ట్రం మల్కాన్‌గిరి జిల్లా మర్కం తాలుక, పొదురుపల్లి గ్రామానికి చెందిన లక్కా కాంతం అనే కార్మికులు కిందపడిపోవడంతో, తీవ్రంగా గాయపడ్డారు. దీంతో చిన్నస్వామిని హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రికి తరలించగా, కాంతంను వరంగల్ ఆస్పత్రికి తరలించారు. ఈమేరకు చికిత్స పొందుతున్న చిన్నస్వామి పరిస్థితి విషమించడంతో గురువారం మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు, బీహార్‌కు చెందిన క్రేన్ ఆపరేటర్‌లు నితిష్, కుమార్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. కాగా మృతుడికి భార్య భానుమతి, కుమారుడు ఉన్నారు.

వృద్ధుడు..

డోర్నకల్: రైల్వే స్టేషన్‌లో అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధుడు గురువారం మృతి చెందాడు. గత ఆదివారం డోర్నకల్ రైల్వే స్టేషన్ అపస్మారక స్థితిలో ఉన్న గుర్తు తెలియని వ్యక్తి(65)ని గుర్తించిన జీఆర్‌పీ పోలీసులు 108 సిబ్బంది సహకారంతో మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈనేపథ్యంలో చికిత్స పొందుతున్న క్రమంలో వ్యక్తి గురువారం మృతి చెందినట్లు జీఆర్‌పీ శ్రీకాంత్ తెలిపారు. మృతిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మువ్వన్నెల రెపరెపలు

వాడవాడలా.. మువ్వన్నెల రెపరెపలు.. స్వాతంత్య్ర వీరుల వేషధారణలో చిన్నారులు.. జిల్లా మొత్తం పండుగ వాతావరణం మధ్య చిన్నాపెద్ద అంతా ఒకచోట చేరి జాతిపతాకానికి వందనం చేశారు. గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, యువజన సంఘాలు, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో గురువారం గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ.. దేశనాయకులు, రాజ్యాంగం గొప్పతనాన్ని వివరించారు.

– సాక్షి, నెట్‌వర్క్



జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే, తదితరులు



మహబూబాబాద్: బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో..



నెహ్రూసెంటర్: జనరల్ ఆసుపత్రిలో..



విద్యుత్ కార్యాలయంలో..



కేసముద్రంవిలేజ్‌లో..



కురవి: చిన్నారుల వేషధారణ



డోర్నకల్: మున్సిపల్ కార్యాలయంలో..



పెద్దవంగర పోలీస్ స్టేషన్‌లో..



మరిపెడ: మున్సిపల్ కార్యాలయంలో..



నర్సింహులపేటలో..



గార్ల తహసీల్దార్ కార్యాలయంలో..



మరిపెడ రూరల్: అబ్బాయిపాలెంలో..



కొత్తగూడ: వివిధ వేషధారణల్లో విద్యార్థులు



కేసముద్రం: ఇనుగుర్తి తహసీల్దార్ ఆధ్వర్యంలో..



మహబూబాబాద్ అర్బన్ పరిధిలో..



వందనం చేస్తున్న జెడ్పీ సీఈఓ, జెడ్పీ చైర్‌పర్సన్



కొత్తగూడ: జెండావిష్కరణ చేస్తున్న తహసీల్దార్



చిన్నగూడూరు: ఎంపీడీఓ కార్యాలయంలో..



బయ్యారం: తహసీల్దార్ కార్యాలయంలో..



నెల్లికుదురు: ఎంపీడీఓ కార్యాలయంలో..



గూడూరు తహసీల్దార్ కార్యాలయంలో..



మహబూబాబాద్ రూరల్: కాంగ్రెస్ ఆధ్వర్యంలో..



గంగారంలో..



దంతాలపల్లి: తహసీల్దార్ కార్యాలయంలో..

చెట్లను నరికారు.. మొక్కలు నాటారు

సాక్షి ఎఫెక్ట్..

గార్ల: 'క్రీడా మైదానం కోసం చెట్ల నరికివేత' అనే శీర్షికన ఈనెల 21న సాక్షి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన అధికారులు గురువారం చెట్లు నరికిన స్థానాల్లో మొక్కలు నాటించారు. మండలంలోని రాంపురం ప్రభుత్వ పాఠశాలలో క్రీడామైదానం ఏర్పాటు కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి ఏపుగా పెరిగిన పెద్దపెద్ద చెట్లను నరికివేసిన విషయం పాఠకులకు విదితమే. మొక్కలను నాటిన వారిలో వైస్ ఎంపీపీ కట్టిబోయిన శ్రీనివాసరావు, సర్పంచ్ తారాబాయి, ఉపసర్పంచ్ ఎడవల్లి నవత, పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.



మొక్క నాటుతున్న అధికారులు ప్రజాప్రతినిధులు

అక్రమ వసూళ్లపై చర్యలు చేపట్టండి



గూడూరులో మాట్లాడుతున్న రాంబాబునాయక్

గూడూరు: మండలంలోని గిరిజనేతరులను ఏజెన్సీ, బీజేపీ పార్టీ పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న గిరిజనుడిపై పోలీసులు, ప్రజలు చర్యలు తీసుకోవాలని బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు గుగులోతు రాంబాబునాయక్, పార్టీ మండల అధ్యక్షుడు వాంకుడోతు మోతీలాల్‌నాయక్ కోరారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పార్టీకి చెందిన గిరిజన వ్యక్తి బానోతు చందూనాయక్ ఎమ్మెల్యే రఘునందన్‌రావు పేరు చెపుతూ, ఏజెన్సీలో గిరిజనేతరులు నిర్మించుకుంటున్న ఇండ్లకు పర్మిషన్ లేదంటూ భయపెడుతూ అక్రమ వసూలు చేస్తున్నట్లు పలువురు ఫిర్యాదు చేశారని తెలిపారు. రాష్ట్రంలో ఒక్క గూడూరు మండలమే ఏజెన్సీ కాదని, ఎన్నో ప్రాంతాలు ఉన్నాయని ఆ గిరిజనుడు గుర్తుంచుకోవాలన్నారు. ఇక నుంచి సంఘాలు, పార్టీల పేరు చెపుతూ మండల కేంద్రంలో ఎవరైనా గిరిజనేతరులను భయపెడితే వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో రాసమల్ల వెంకన్న, నూనావత్ సురేష్, అనిల్, శ్రీను పాల్గొన్నారు.

శ్రీనివాస్‌కు ఇన్నోవేటర్ అవార్డు

చిన్నగూడూరు: మండలంలోని జయ్యారం గ్రామానికి చెందిన వెల్లే శ్రీనివాస్‌కు విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు వరించింది. ఇతడు తయారు చేసిన రిమోట్ కంట్రోల్ పరికరం ద్వారా కరెంట్ మోటార్‌ని ఆన్ ఆఫ్ చేసేవిధంగా రూపొందించడంతో రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని జయ్యారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక ఉన్నత పాఠశాలలో సర్పంచ్ చెవుల రాధ, ఎంపీపీ వల్లూరి పద్మ చేతుల మీదుగా శ్రీనివాస్ అవార్డు అందుకున్నారు. అనంతరం శ్రీనివాస్‌ను సన్మానించి, అభినందనలు తెలిపారు.



అవార్డు ప్రదానం చేస్తున్న ఎంపీపీ, సర్పంచ్

పంట వివరాల నమోదు పరిశీలన

దంతాలపల్లి: మండలంలో ఆగాపేట తూర్పుతండా గ్రాయ పంచాయతీల్లో గురువారం డివిజనల్ వ్యవసాయ అధికారి శోభన్‌బాబు పర్యటించారు. ఈ సందర్భంగా రైతుల పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయిన రైతులతో మట్లాడుతూ.. రైతులు వేసిన పంటలను తమకు సంబంధించిన వ్యవసాయ అధికారుల దగ్గర నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు గాడిపెల్లి సందీప్, దీక్షిత్, వీఆర్‌ఏ మధు, రైతులు పాల్గొన్నారు.



పంట పలాలను పరిశీలిస్తున్న శోభన్‌బాబు

భారత రాజ్యాంగ ప్రచార రథయాత్ర



యాత్రను ప్రారంభిస్తున్న నాయకులు

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని హన్మంతునిగడ్డ అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ వద్ద దళిత్ శక్తి ప్రోగ్రాం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ప్రచార రథయాత్రను సంఘం జిల్లా అధ్యక్షుడు రాంపాక సుధాకర్ మహరాజ్, మానుకోట మండల అధ్యక్షులు దాసరి లక్ష్మీనివాస్ మహరాజ్, మహిళ సభ్యులు మారెపాక వెంకటమ్మ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల అధ్యక్షుడు కొమ్ము రామకృష్ణ మహరాజ్, నర్సింహులపేట మండల బాధ్యులు ఐలపాక వెంకన్న మహరాజ్, సభ్యులు మంగళపల్లి రాజ్‌కుమార్, పుచ్చకాయల మధు మహరాజ్, కొమ్ము రవీందర్ మహరాజ్, సురేందర్ మహరాజ్, శ్రీకాంత్ మహరాజ్ పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీ సందేశాన్ని గడప గడపకూ చేర్చండి

గూడూరు: కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశాభివృద్ధికై రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రలో ఇచ్చిన సందేశాన్ని కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో గడప గడపకు చేర్చాలని మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు గూడూరులో ఫిబ్రవరి 6 నుంచి రాహుల్‌గాంధీ సందేశాన్ని ఇంటింటికి చేర్చాలన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, మండల అధ్యక్షుడు కత్తి స్వామి, రమేష్‌నాయక్, యాకూబ్‌పాషా, బీరం శ్రీపాల్‌రెడ్డి, ఉప సర్పంచ్ శివరాత్రి సంపత్, యాకాంబ్రంగౌడ్, బాలూనాయక్, విజయ్ పాల్గొన్నారు.

పాదయాత్రను జయప్రదం చేయండి

దంతాలపల్లి: భద్రాచలం నుంచి ప్రారంభం కాబోతున్న రేవంత్‌రెడ్డి పాదయాత్రను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త జయప్రదం చేయాలని డోర్నకల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జ్ రామచంద్రనాయక్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. బట్టు నాయక్, లింగారెడ్డి, యాకయ్య, సతీష్ ఉన్నారు.



గూడూరులో మాట్లాడుతున్న బలరాంనాయక్

కాంగ్రెస్ పాదయాత్ర ప్రారంభం

కురవి: ఏఐసీసీ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీరోలు, కురవి మండలాల్లో హత్‌సే హత్ జోడో అభియాన్ పాదయాత్రను గురువారం ప్రారంభించారు. సుధాకర్‌నాయక్, రమేష్, వెంకన్న, వీరభద్రం, శ్రీనివాస్, మోహన్‌రావు పాల్గొన్నారు.

తొర్రూరు: కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని మాజీ టీపీసీసీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వర్‌రావు అన్నారు. రేవంత్‌రెడ్డి పాదయాత్ర కరపత్రాలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేంద్రంలో పంపిణీ చేశారు. సధాకర్, రాజశేఖర్, శ్రీనివాస్, అచ్చిరెడ్డి, శ్రీనివాస్, సుదర్శన్ పాల్గొన్నారు.



కురవి: సీరోలులో పాదయాత్ర చేస్తున్న నాయకులు

పెద్దవంగర: అధిష్టానం ఆదేశిస్తే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని టీపీసీసీ సభ్యుడు లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అమ్యానాయక్, నగేష్, సర్పంచ్ జగ్గానాయక్, శ్రీనివాస్, హరికృష్ణ, పూర్ణచందర్ ఉన్నారు.

సంక్షిప్త సమాచారం..

ఉత్తములకు చైర్మన్ అభినందనలు

మరిపెడ రూరల్: జిల్లాలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా మరిపెడ మండలం గిరిపురం సర్పంచ్ పెద్దబోయిన జనార్ధన్, బీచ్‌రాజ్‌పల్లి గ్రామం ఉత్తమ కార్యదర్శిగా లెనిన్ ఎంపిక కాగా.. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ వారిని సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ అరుణ, జెడ్పీటీసీ తేజావత్ శారద, అజ్మీర రెడ్డి, గంధసిరి కృష్ణ, సురేష్ పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

కురవి: సువార్త పండుగల వాల్ పోస్టర్లను గురువారం స్థానిక చర్చిలో ఆవిష్కరించారు. ఫిబ్రవరి 7, 8, 9వ తేదీల్లో ఖమ్మంకు చెందిన జీసస్ గ్రేస్ టైమ్స్ ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సువార్త పండుగలను నిర్వహించనున్నట్లు జేజీటీఐఎం ఫౌండర్ పాస్టర్ పీటర్ విజయ్ తెలిపారు. సువార్త పండుగలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాస్టర్‌లు వంగ జాన్‌మార్క్, శ్రీనివాస్, కమల్, గిజ్యోన్, జీవరత్నం, డీఏ పాల్ పాల్గొన్నారు.

కురవి: పీఓడబ్ల్యూ రాష్ట్ర మూడో మహాసభల వాల్ పోస్టర్లను గురువారం కొత్తూరు(జీ) శివారు బంచరాయి తండాలో ఆవిష్కరించారు. ఈనెల 28, 29వ తేదీల్లో పీఓడబ్ల్యూ రాష్ట్ర మూడో మహాసభలను విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షురాలు గుజ్జు కృష్ణవేణి తెలిపారు. కార్యక్రమంలో అనసూయ, అమ్మి, కమ్లి, హిరాణి, సునీత, బుజ్జి, పుష్ప, విజయ పాల్గొన్నారు.

పేదలకు అండ సీఎం రిలీఫ్‌ఫండ్

మహబూబాబాద్: పేదలకు అండ సీఎం రిలీఫ్ ఫండ్ అని ఎంపీ మాలోత్ కవిత అన్నారు. స్థానిక ఎంపీ క్యాంపు కార్యాలయంలో గురువారం 85 మంది లబ్ధిదారులకు ఎంపీ అందచేశారు. ఈ సందర్భంగా ఎంపీ కవిత మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న, ప్రవీణ్, రాము, బోడ పృథ్వీరాజ్, యుగేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కామాంధుడిని కఠినంగా శిక్షించాలి

గార్ల: మండలంలోని కొత్తతండాలో రెండేళ్ల చిన్నారిపై అత్యాచారానికి యత్నించిన కామాంధుడు సపావట్ అశోక్‌ను కఠినంగా శిక్షించాలని స్త్రీశక్తి అవార్డు గ్రహీత శంషాద్‌బేగం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం గార్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సమావేశంలో ఎంపీటీసీ నాగమణి, కమల, వినోద, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణగౌడ్ పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి



తొర్రూరు: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని కర్కాల సర్పంచ్ సేగ్యం సురేఖ కోరారు. గురువారం మండలంలోని కర్కాల ప్రాథమిక పాఠశాలకు ఎస్‌ఎంసీ వైస్ చైర్మన్ వల్లాల గౌతమి రూ.9 వేల విలువ చేసే మైక్ సెట్, స్థానికులు ఎర్ర రవి రూ.2 వేల విలువగల దేశ నాయకుల చిత్రపటాలను విరాళంగా అందించారు. హెచ్‌ఎం పులి ముత్తిలింగం, గ్రామ ప్రముఖులు సేగ్యం సురేందర్, ఉప సర్పంచ్ పసులాది వెంకన్న, ఎస్‌ఎంసీ చైర్మన్ కూస అశోక్, పంచాయతీ కార్యదర్శి శేఖర్ పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనకు ఆశీస్సులు అందించండి

గూడూరు: రాష్ట్రాన్ని పాలించిన సీఎం కేసీఆర్‌కు దేశాన్ని పాలించే సత్తా ఇచ్చేలా ఏసుక్రీస్తును ప్రార్థించమని కోరాలని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ మాలోతు కవిత అన్నారు. మండల కేంద్రంలో బుధవారం రాత్రి జరిగిన ఏసుక్రీస్తు వాగ్దాన, స్వస్థత పండుగ చివరి రోజున ఆమె హాజరై, మాట్లాడారు. జెడ్పీ కో ఆప్షన్ ఖాసీం, కతార్‌సింగ్‌నాయక్, ముత్యం వెంకన్నగౌడ్, ఆరె వీరన్న పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

డోర్నకల్: డోర్నకల్ మున్సిపాలిటీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాసరావు అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ మున్సిపల్ కమిషనర్‌గా కలెక్టర్ నుండి ప్రశంసాపత్రాన్ని అందుకున్న మున్సిపల్ కమిషనర్‌ను చైర్మన్‌తో పాటు పాలకవర్గం సన్మానించింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, కౌన్సిలర్లు బోరగళ్ల శరత్, బసిక అశోక్, నాయకులు యశోధర్‌జైన్, కొత్త వీరన్న, రమేష్ పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసాన్నిస్తాయి

కురవి: క్రీడలు దేహదారుఢ్యాన్ని పెంచడంతోపాటు మానసికోల్లాసాన్నిస్తాయని డోర్నకల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ యువజన నాయకుడు డీఎస్ రవిచంద్ర అన్నారు. గురువారం సీరోలు మండలంలోని తాళ్లసంకీసలో భగత్‌సింగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించగా ఫైనల్స్‌ను ఆయన ప్రారంభించారు. కొండపల్లి శ్రీదేవి, ఎంపీటీసీ బోజ్యానాయక్, వెంకన్న, కళమ్మ, వీరన్న ఉన్నారు.

సంస్కృతిని ప్రతిబింబించేలా కళలు



కోలాటం వేస్తున్న కళాకారులు

చిన్నగూడూరు: పల్లె సంస్కృతిని ప్రతిబింబించేలా గ్రామీణ కళలకు పూర్వ వైభవం తీసుకురావాలని వికాస్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు భిక్షపతి నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని దాశరథి ప్రాంగణంలో దాశరథి కళాబృందం ఆధ్వర్యంలో కోలాటం, నృత్య ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమానికి టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి గాడిపెల్లి మధు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో దాశరథి గ్రంథాలయ చైర్మన్ గాడిపెల్లి సత్యనారాయణ, తొట్ల వెంకటలక్ష్మి, విజయ, ఉప్పలమ్మ, హేమలత, గురువమ్మ, జయమ్మ పాల్గొన్నారు.